BGR ENERGY

**BGR ENERGY SYSTEMS LIMITED**
443 ANNA SALAI, TEYNAMPET, CHENNAI 600018 INDIA
TEL: 91 44 24301000 FAX: 91 44 24360576
E-mail: compliance@bgrenergy.com Web site: www.bgrcorp.com

BeSec/202/2023
February 14,2023

National Stock Exchange of India Limited
Listing Department
Exchange Plaza, Bandra Kurla Complex,
Bandra (E), Mumbai- 400051

BSE Limited
Department of Corporate Services
P J Towers, Dalal Street,
Fort, Mumbai- 400001

**NSE Symbol: BGRENERGY**

**BSE Scrip: 532930**

Dear Sirs,

**SUB: Newspaper publication of Un-audited Financial Results for the quarter and nine months ended December 31,2022.**

Pursuant to Regulation 30 read with Schedule III Part A Para A and Regulation 47 of SEBI(Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, we herewith enclose the copy of newspaper publication with respect to Un-audited Financial Results for the quarter and nine months ended December 31,2022 published in the following newspapers :

1. Business Standard (English)
2. Prajasakti (Telugu)

This is for your information and record.

Thanking you,

**Yours truly,**
**For BGR Energy Systems Limited**

VINOD KUMAR SRINIVASAN

Digitally signed by VINOD KUMAR SRINIVASAN
DN: c=IN, postalCode=643102, st=TAMIL NADU, street=75-51, MISSION HILL, D K ROAD, COONOOR, THE NILGIRIS, l=NILGIRIS, o=Personal, serialNumber=546409268884b4bc40ba4980cbd19dbb726214499ee15a1b96c35d227e94fc49, pseudonym=403dd92d500041f8925dd051cdb16e7d, 2.5.4.20=9f5626e39f20c2ec4fe9565114cdd2995657b2d7fda03d0eaad634def4e30fe0, email=85CSVINOD@GMAIL.COM, cn=VINOD KUMAR SRINIVASAN
Date: 2023.02.14 17:16:42 +05'30'

**Vinod Kumar S**
**Compliance Officer**

Encl: As above

BGR ENERGY

# BGR ENERGY SYSTEMS LIMITED

**Reg.Off:** A-5 Pannamgadu Industrial Estate, Ramapuram Post, Nellore District, Andhra Pradesh 524401
**Corp.Off:** 443, Anna Salai, Teynampet, Chennai 600018 Ph: +91 44 24301000, Fax: +91 44 24364656
**Corporate Identity Number:** L40106AP1985PLC005318 **Email:** compliance@bgrenergy.com **website:** www.bgrcorp.com

## EXTRACT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2022

(₹ in Lakhs)

| Sl. No. | Particulars | STANDALONE | | | CONSOLIDATED | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Quarter ended | Nine Months ended | Quarter ended | Quarter ended | Nine Months ended | Quarter ended |
| | | 31.12.2022 | 31.12.2022 | 31.12.2021 | 31.12.2022 | 31.12.2022 | 31.12.2021 |
| | | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) | (Unaudited) |
| 1. | Total Income from Operations | 24617 | 69960 | 25043 | 24617 | 69960 | 25043 |
| 2. | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | (7526) | (35293) | (7707) | (7627) | (35553) | (7810) |
| 3. | Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items) | (7526) | (35293) | (7707) | (7627) | (35553) | (7810) |
| 4. | Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items) | (5821) | (26764) | (5867) | (5922) | (27025) | (5970) |
| 5. | Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after Tax) and Other Comprehensive Income (after Tax)] | (5829) | (26803) | (6224) | (5930) | (27064) | (6327) |
| 6. | Equity Share Capital (Face value Rs.10/- each, fully paid) | 7216 | 7216 | 7216 | 7216 | 7216 | 7216 |
| 7. | Earnings Per Share (of Rs. 10/- each) | | | | | | |
| | 1. Basic: Rs. | (8.07) | (37.09) | (8.13) | (8.16) | (37.34) | (8.23) |
| | 2. Diluted: Rs. | (8.07) | (37.09) | (8.13) | (8.16) | (37.34) | (8.23) |

**Notes:**

1. The above results were reviewed by the Audit Committee and approved by the Board of Directors at the respective meetings held on February 13, 2023
2. The above is an extract of the detailed format of Financial Results filed with the stock exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Financial Results are available on the Stock exchange websites www.nseindia.com and www.bseindia.com and on the company's website www.bgrcorp.com

For **BGR ENERGY SYSTEMS LIMITED**

**Place: Chennai**
**Date : February 13, 2023**

**Arjun Govind Raghupathy**
**Managing Director**

## ట్రిపుల్‌ఐటి విద్యార్థిని ఆత్మహత్య



అఖిల (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - వేంపల్లె

కడప జిల్లా వేంపల్లె మండలంలోని ఆర్‌జెయుకెటి ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటిలో ఇ-4 చదివుతున్న ఇంజినీరింగ్ విద్యార్థిని మంగిర అఖిల (22) ఆత్మహత్య చేసుకున్నారు. విద్యార్థులు, అధికారుల సమాచారం మేరకు... అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం శిబ్యాల పంచాయతీ బొగంపల్లెకు చెందిన యోగాంజనేయులు, విజయ దంపతులకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె అఖిల ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటిలో ఎలక్ట్రానిక్ కంప్యూటర్ ఇంజినీరింగ్ చదువుతోంది. సోమవారం ఉదయం తల్లి విజయతో ఫోన్‌లో మాట్లాడిన అఖిల గదిలో ఎవరూ లేని సమయంలో కిటికీకి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకొంది. విషయం తెలుసుకున్న వైస్‌ఛాన్సలర్ విజయ్ కుమార్, ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ సంధ్యారాణి సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థికి చెందిన సెల్‌ఫోన్, లాప్‌ట్యాప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని వేంపల్లె ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సమస్యలతో విద్యార్థి మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో తెలిసినట్లు డైరెక్టర్ సంధ్యారాణి చెప్పారు. తమకు ఎలాంటి సమస్యలూ లేవని తాము కష్టపడి పిల్లలను చదివిస్తున్నామని మృతురాలి తల్లి విజయ వాపోయారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బతుకుదెరువు కోసం అఖిల తండ్రి యోగాంజనేయులు కువైట్‌కు వెళ్లారు.

## రూపాయి విలువ మరింత పతనం



**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ మరింత పడిపోయింది. సోమవారం సెషన్‌లో డాలర్‌తో రూపాయి విలువ 15 పైసలు కోల్పోయి 82.73కు దిగజారింది. దేశీయ మార్కెట్లలో స్తబ్దత, ఎఫ్‌ఐఐల రాకలో తగ్గుదల రూపాయిని ఒత్తిడికి గురి చేస్తుంది. శుక్రవారం సెషన్‌లో డాలర్‌తో రూపాయి విలువ 82.58 వద్ద ముగిసింది. డాలర్ విలువ పెరగడం, ఆసియన్ మార్కెట్ల పతనం రూపాయి విలువపై ఒత్తిడిని పెంచిందని బిఎన్‌పి పరిబాస్‌కు చెందిన షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరీ పేర్కొన్నారు.

## డార్క్ చాక్లెట్ల ఉత్పత్తిలోకి మార్స్ రెగ్లీ

**న్యూఢిల్లీ :** కన్‌ఫెక్షనరీ తయారీలో ఉన్న మార్స్ రిగ్లీ ఇండియా కొత్తగా గెలాక్సీ ఫ్యూజన్స్ పేరుతో డార్క్ చాక్లెట్ల విభాగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఐకానిక్ గ్లోబల్ చాక్లెట్ బ్రాండ్‌ల స్థానిక ఉత్పత్తిని విస్తరిస్తున్నట్లు పేర్కొంది. ఈ కంపెనీ దేశంలో చాక్లెట్‌లు, చూయింగ్ గమ్, పుదీనా, స్నాక్స్ తయారీలో ఉంది. దేశంలో 70 శాతం కోకోతో గెలాక్సీ ఫ్యూజన్స్ డార్క్ చాక్లెట్ల విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. వీటిని స్థానికంగా ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడించింది. ఇవి అన్ని ఇ-కామర్స్ పోర్టల్‌లలో రూ.90 నుంచి లభిస్తాయని తెలిపింది.




# కనీస పెన్షన్ రూ.9 వేలివ్వాలి

- ఇపిఎఫ్-95 పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

కనీస పెన్షన్ రూ.9000 వేలు, దంపతులకు వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ పిఎఫ్ కార్యాలయాల వద్ద ఇపిఎఫ్-95 పెన్షనర్లు ధర్నా చేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం చేపట్టారు. గుంటూరులోని ప్రాంతీయ ప్రావిడెంట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నాలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఎ.శాస్త్రి, గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ప్రావిడెంట్ ఫండ్ అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ.. ప్రతి ఆరు నెలలకొకసారి డిఎ పెంచాలని డిమాండ్ చేశారు. మోడీ వచ్చాక పెన్షనర్ల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. వెయ్యి రూపాయిలకు మించి పెన్షన్ రావట్లేదని, కొందరికి వందల్లో వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస పెన్షన్ రూ.9000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశాఖలోని రీజనల్ పిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పిఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు.కనీస పెన్షన్ రూ.9000 వేలు, దంపతులకు వైద్య సదుపాయం, అందరికీ హయ్యర్ పెన్షన్ వర్తింపజేయాలని నినాదాలు చేశారు.



గుంటూరులో పిఎఫ్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పెన్షన్‌దారులు

విజయనగరంలోని పిఎఫ్ కార్యాలయం వద్ద పింఛన్‌దారులు ధర్నా చేశారు. పెరిగిన ధరలతో పోల్చుకుంటే ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఎటూ చాలడం లేదని, ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అనంతరం పిఎఫ్ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పిఎఫ్ రీజినల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. 1వ తేదీనే పింఛను ఇవ్వాలని, డిఎను అమలు చేయాలని, రైలు ప్రయాణాల్లో రాయితీలు కల్పించాలని నినదించారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఏలూరులో పిఎఫ్ ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

## ఆటోలపై ఇ-చలానాలు రద్దు చేయాలి

- జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ

విశాఖ జిల్లాలో ఆటోలపై వేసిన ఇ - చలానాలను రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు యునియన్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు విశాఖ జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ వివిధ అక్రమ పద్ధతుల్లో ఇ - చలానాలను ప్రభుత్వం వేసిందని, స్వయం ఉపాధితో బతుకుతున్న ఆటో డ్రైవర్లపై ఈ రకమైన దాడులు అన్యాయమన్నారు. పార్కింగ్ స్థలాలు లేకుండా నాన్ పార్కింగ్ పేరుతో వేసిన ఈ చలానాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జివిఎంసి కమిషనర్ జోక్యం చేసుకొని పార్కింగ్ స్థలాలు కేటాయించాలని కోరారు. విశాఖ నగరంలో దాదాపుగా 60 వేల మంది ఆటో ఆధారంగా జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. సరుకులు తెచ్చుకునేందుకు , ప్రయాణికులు ఆపారని రోడ్డు పక్కకి ఆటో ఆపినా ఫొటోలు తీసి ఇ - చలానాలను పంపిస్తుండడం, ఆయా కేసులకు సంబంధించి డబ్బులు చెల్లించాలని ట్రాఫిక్ పోలీసులు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇప్పటికే డీజిల్, స్పేర్ పార్టుల ధరలు, స్కూలు ఫీజులు, ఆర్‌టిఒ ఫైన్‌లు, వీటికి తోడు ఇ - చలానాలతో ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్ల పరిస్థితిని అర్థం చేసుకుని చలానాలను రద్దు చేయాలని కోరారు. 2021లో జిల్లా కలెక్టర్ ఇ చలానా రద్దుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. పక్క రాష్ట్రాల్లో ఇప్పటికే ఇ చలానాలను రద్దు చేశారని తెలిపారు. రాష్ట్రంలోనూ ఇ చలానా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి జగన్, మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి అప్పలరాజు, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.




ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు యునియన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య

## ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ కోరారు. ఈ మేరకు ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును విజయవాడలోని ఆర్‌టిసి హౌస్‌లో కలిసి సోమవారం వినతిపత్రం అందించారు. 2017 పిఆర్‌సి బకాయిలు చెల్లించాలన్నారు. 2022 పిఆర్‌సి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసిన విధంగా 2022 జనవరి నుంచి ఎరియర్స్ చెల్లించాలని కోరారు. ఆర్‌టిసి ఉద్యోగులకు విలీనం కాకముందు చెల్లించాల్సిన వివిధ రకాల ఎరియర్స్ చెల్లించాలని పేర్కొన్నారు. చిన్నచిన్న కారణాలతో సస్పెండ్ చేసిన ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తివేసి, విధుల్లో చేర్చుకోవాలని కోరారు. 2017 పిఆర్‌సి బకాయిలు చెల్లిస్తామని, 2022 పిఆర్‌సి జనవరి నుంచి వర్తింపజేస్తామని, ఎస్‌బిటి, ఎస్‌ఆర్‌బిసి ఖాతాల్లో నిల్వ ఉన్న సొమ్ము ఉద్యోగులకు చెల్లిస్తామని సాబ్జీకి ఎమ్‌డి తెలిపారు. ఇతర బకాయిలు ప్రభుత్వమే చెల్లించాల్సి ఉందన్నారు.

# 732 టన్నుల కాఫీ కొనుగోలు

- లక్ష్యానికి చేరువలో జిసిసి

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

ఈ ఏడాది కాఫీ కొనుగోలులో గిరిజన సహకార సంస్థ (జిసిసి) మంచి ఫలితాలు సాధిస్తోంది. ఇప్పటికే లక్ష్యంలో దాదాపు 75 శాతం చేరుకుంది. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రయివేటు వ్యాపారుల కంటే అధిక ధరకు కొనుగోలు చేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని కాఫీ రైతుకు కాస్త గిట్టుబాట అయ్యేలా జిసిసి ఎండి సురేష్‌కుమార్ ధర నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలోని కాఫీ పంటను జిసిసికి విక్రయించేలా గిరిజనులకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఈ నేపథ్యంలో కాఫీని జిసిసికి అమ్మడానికే గిరిజనులు మొగ్గు చూపడంతో ఈ ఏడాది మంచి ఫలితాలు వస్తున్నాయి. జిసిసి సిబ్బంది నేరుగా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కాఫీని సేకరిస్తున్నారు. దీంతో, 2022లో 150 టన్నుల కాఫీ కొనుగోలుకే పరిమితమైన జిసిసి ప్రస్తుత ఏడాది ఈ నెల పది నాటికి రూ.15.84 కోట్ల విలువైన 732 టన్నులకుపైగా కాఫీని కొనుగోలు చేసింది. ఇందులో పార్చ్‌మెంట్ కాఫీ 441 టన్నులు, చెర్రీ కాఫీ 291 టన్నులు ఉన్నాయి. ఈ ఏడాది వెయ్యి టన్నులకుపైగా కాఫీ కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కిలో అరబిక పార్చ్‌మెంట్ కాఫీకి రూ.270, చెర్రీకి రూ.135, రొబస్టాకు రూ.60 చొప్పున గిరిజనులకు ధర చెల్లిస్తోంది. సేకరించిన కాఫీలో దాదాపు 300 టన్నుల వరకు మార్కెట్లో జిసిసి ఇప్పటికే విక్రయించింది. గిరిజన నుంచి పూర్తి స్థాయిలో కాఫీ కొనుగోలు చేస్తామని జిసిసి అధికారులు చెబుతున్నారు.



అరకులోయలో కాఫీ పండ్లను ఏరుతున్న గిరిజన మహిళలు (ఫైల్)

**సొసైటీల వారీగా జిసిసి కొన్న కాఫీ వివరాలు**

| సొసైటీ | కాఫీ కొనుగోలు (టన్నుల్లో) |
|---|---|
| అరకు | 92.11 |
| కాశీపట్నం | 8.93 |
| పాడేరు | 211.97 |
| పెదబయలు | 21.05 |
| ముంచంగిపుట్ | 14.86 |
| జి.మాడుగుల | 93.49 |
| జికెవీధి | 125.39 |
| చింతపల్లి | 164.35 |

## 16న కార్యదర్శుల సదస్సు

- 8 కీలకాంశాలపై చర్చ!

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఈ నెల 16వ తేదీన కార్యదర్శుల సదస్సును నిర్వహించనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అధ్యక్షతన ఈ సదస్సు నిర్వహించనున్నారు. దీనికోసం ఎనిమిది కీలకాంశాలతో అజెండాను కూడా సిద్ధం చేశారు. అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కీలకంగా మారిన గ్రామ, వార్డు సచివాలయాలను మరింత బలోపేతం చేసే అంశంపై కీలకంగా చర్చించనున్నారు. వారిలో సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆయా సచివాలయాల ద్వారా సేవలను మెరుగుపరచడంపైనా చర్చ జరగనుంది. అలాగే ఎపిపిఎస్‌సి ద్వారా గ్రూప్-1, గ్రూప్-2, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న కార్యదర్శుల పోస్టుల భర్తీకి కూడా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించనున్నారు. సచివాలయంలో ఫైళ్ల క్లియరెన్స్‌లో సమస్యలను అధిగమించేందుకు గానూ విభాగాల పునర్విభజనపైనా చర్చ జరగనుంది. ఇ-ఆఫీస్ ద్వారా ఫైళ్ల పరిష్కారం, ఎసిబి, విజిలెన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ, గత కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాల అమలుపైనా చర్చ జరగనుంది. వచ్చే నెలలో బడ్జెట్ భేటీలు జరగనున్న నేపథ్యంలో సమన్వయంతో ముందుకు సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు కూడా చర్చించనున్నారు. కోర్టు కేసుల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యల ఫలితాలపైనా చర్చ జరగనుంది. ఇవికాకుండా అప్పటికప్పుడు తలెత్తే ఇతర అంశాలనూ కార్యదర్శుల సదస్సులో చర్చించనున్నారు.

## 40 రోజులు దాటినా రైతుల ఖాతాల్లో జమకాని ధాన్యం డబ్బులు

- ఎపి కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులను జమ చేస్తామని హామీనిచ్చిందని, ధాన్యం తొలి 40 రోజులు దాటినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాలేదని ఎపి కౌలురైతు సంఘం పేర్కొంది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రైతులు కమీషన్ వ్యాపారస్తుల వద్ద వడ్డీ లేకుండా కొంత డబ్బు తీసుకుని కోత, కట్టేత, నూర్పిడి ఇతర ఖర్చులకు సర్దుబాటు చేసుకునేవారన్నారు. టార్గెట్ పూర్తయినా రైతులకు అందుబాటులో ఉన్న మిల్లులకు ధాన్యం కొనుగోలుకు పర్మిషన్ ఇవ్వాలని, రవాణా, కాటా కూలి పెంచాలని డిమాండ్ చేశారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న మేనేజర్, రెండు జిల్లాల సిబ్బంది

## క్షతగాత్రుడైన 'ప్రజాశక్తి' విలేకరికి ఆర్థిక సాయం

- గోదావరి జిల్లాల విలేకరులు, సిబ్బంది ఆధ్వర్యాన రూ.75 వేల నగదు అందజేత

ప్రజాశక్తి - కొయ్యలగూడెం (రాజమండ్రి)

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొయ్యలగూడెం ప్రజాశక్తి విలేకరి టి శ్రీనివాస్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఆ సంస్థలోని గోదావరి జిల్లాల విలేకరులు, సిబ్బంది రూ.75 వేల నగదును సోమవారం అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలిలా వున్నాయి... గత డిసెంబర్ 24న బైక్‌పై నల్లజర్ల నుంచి సొంత గ్రామం కొయ్యలగూడెం వెళ్తుండగా నల్లజర్ల మండలం కవులూరు శివారులో రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డారు. తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. రాజమండ్రిలోని షన్‌షైన్ ఆస్పత్రిలో చేర్చగా తలకు ఆపరేషన్ చేశారు. ఆ సమయంలో కొంత సొమ్ము అందజేశారు. చికిత్సకు పెద్దఎత్తున ఖర్చు కావడంతో పాటు శ్రీనివాస్ కోలుకోవడానికి కొంత సమయం పట్టే పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రజాశక్తి రాజమండ్రి (గోదావరి) ఎడిషన్ పరిధిలో పని చేస్తున్న సిబ్బంది, విలేకరులు ముందుకొచ్చి రూ.75 వేలు ఆర్థిక సాయం అందించారు. సోమవారం శ్రీనివాస్‌ను పరామర్శించిన ప్రజాశక్తి బృందం ఆ నగదును కుటుంబ సభ్యులకు అందజేసింది. పరామర్శించిన వారిలో ఎడిషన్ మేనేజర్ డి.శ్రీనివాస్, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల సమన్వయ కమిటీ కన్వీనర్లు ఎన్ పావనమూర్తి, విఎస్ఎస్‌వి ప్రసాద్, ఎడివిటి పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి పి నారాయణరాజు, స్టాఫ్ రిపోర్టర్ గంగరాజు, సిఐటియు నాయకులు ఎస్ రాంబాబు, ఎ దుర్గారావు ఉన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

## రిటైల్ ద్రవ్యోల్బణం సెగ



**న్యూఢిల్లీ :** ధరల కట్టడికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఓ వైపున వడ్డీ రేట్లు పెంచుతుండగా.. మరోవైపు ద్రవ్యోల్బణం ఎగిసిపడుతోంది. కొత్త ఏడాది జనవరిలో భారత రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 6.52 శాతానికి ఎగిసి.. మూడు నెలల గరిష్ట స్థాయి వద్ద నమోదయ్యిందని సోమవారం గణంకాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇంతక్రితం డిసెంబర్‌లో ఈ సూచీ 5.72 శాతంగా చోటు చేసుకుంది. సిపిఐ పెరగడం ద్వారా కుటుంబాల పొదుపు పడిపోవడంతో పాటుగా వినిమయం కూడా తగ్గనుంది. ఇది మరింత ఆర్థిక మందగమనం వైపు దారి తీయనుంది. గడిచిన జనవరిలో గ్రామీణ ప్రాంతాల్లో సిపిఐ 6.85 శాతానికి ఎగిసింది. ఇంతక్రితం డిసెంబర్‌లో ఇది 6 శాతంగా ఉంది. అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం 4.19 శాతం నుంచి 5.94 శాతానికి పెరిగింది. ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్‌బిఐ వరుసగా ఆరో సారి వడ్డీ రేట్లను పెంచి రెపోరేటును 6.5 శాతానికి చేర్చింది.

## ఆఫ్‌లైన్‌లోనూ డిజిటల్ చెల్లింపులు

- హెచ్‌డిఎఫ్‌సి పైలెట్ ప్రాజెక్టు

**న్యూఢిల్లీ :** ప్రయివేటు రంగంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఇంటర్నెట్ లేనప్పటికీ ఆఫ్‌లైన్‌లో డిజిటల్ చెల్లింపులు చేసేలా సేవలను ప్రారంభించింది. ప్రయోగాత్మకంగా ఈ సేవలను ప్రారంభించినట్లు ఆ బ్యాంక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఆర్‌బిఐ రెగ్యూలేటరీ అనుమతులతో నాలుగు నెలల పాటు దశళ వారిగా రూ.200 పరిమితి చెల్లింపులతో ఆఫ్‌లైన్ డిజిటల్ చెల్లింపులను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఆఫ్‌లైన్ పే పేరుతో ఈ సేవలను ప్రారంభించినట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెల్లడించింది. ఈ సేవలపై స్పష్టత రావాల్సి ఉంది.

## సిఎ ఫౌండేషన్‌లో అనకాడమీ విద్యార్థుల అర్హత

**హైదరాబాద్ :** ఆన్‌లైన్ ఎడ్‌టెక్ పోర్టల్ అనకాడమీకి చెందిన 1250 మందికి పైగా విద్యార్థులు సిఎ ఫౌండేషన్-2022 పరీక్షలో అర్హత సాధించారని ఆ సంస్థ తెలిపింది. 128 పైగా తమ విద్యార్థులు 300 మార్కులు సాధించారని పేర్కొంది. ముగ్గురు 350 పైగా స్కోర్ చేశారని పేర్కొంది. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో తమ విద్యార్థులు గణితం, అకౌంట్స్, ఎకనామిక్స్, న్యాయశాస్త్రములో అసాధారణమైన మార్కులు సాధించారని తెలిపింది.




## లాభాల్లో బిఒఎం టాప్

**హైదరాబాద్ :** ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో అధిక లాభాల వృద్ధిలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) అగ్రస్థానంలో ఉంది. 2022 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 12 పిఎస్‌బిలు సంయుక్తంగా 65 శాతం వృద్ధితో రూ.29,175 కోట్ల నికర లాభాలు సాధించాయి. కాగా.. బిఒఎం ఏకంగా 139 శాతం వృద్ధితో రూ.775 కోట్ల నికర లాభాలు సాధించినట్లు ఆ బ్యాంక్ తెలిపింది. బిఒఎం తర్వాత స్థానంలో యూకో బ్యాంక్ 110 శాతం వృద్ధితో రూ.653 కోట్ల లాభాలు నమోదు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107 శాతం, ఇండియన్ బ్యాంక్ 102 శాతం చొప్పున పెరుగుదలను సాధించాయి. బిఒఎం స్థూల ఎన్‌పిఎలు 2.94 శాతానికి తగ్గాయి.

BGR ENERGY

**బిజిఆర్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్**

**రిజిష్టర్డు ఆఫీసు:** పాం, పన్నంగూడ ఇండస్ట్రియల్ ఎస్టేట్, రామాపురం పోస్టు, నెల్లూరు జిల్లా, ఆం.ప్ర-524401
**కార్పొరేట్ ఆఫీసు:** 443, అన్నాసాలయ్, టేనంపేట్, చెన్నై-600018. ఫోన్:+91 44 24301000, ఫ్యాక్స్: +91 44 24364656
కార్పొరేట్ గుర్తింపు నంబరు:L40106AP1985PLC005318 ఇమెయిల్:complince@bgrenergy.com వెబ్‌సైట్: www.bgrcorp.com

**31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలు ఆడిట్‌చేయని స్టాండలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక**

రూ/- లక్షలు

| క్ర.సం | వివరాలు | స్టాండలోన్ త్రైమాసిక ముగింపు 31.12.2022 (ఆడిట్‌చేయనివి) | స్టాండలోన్ తొమ్మిది నెలల ముగింపు 31.12.2022 (ఆడిట్‌చేయనివి) | స్టాండలోన్ త్రైమాసిక ముగింపు 31.12.2021 (ఆడిట్‌చేయనివి) | కన్సాలిడేటెడ్ త్రైమాసిక ముగింపు 31.12.2022 (ఆడిట్‌చేయనివి) | కన్సాలిడేటెడ్ తొమ్మిది నెలల ముగింపు 31.12.2022 (ఆడిట్‌చేయనివి) | కన్సాలిడేటెడ్ త్రైమాసిక ముగింపు 31.12.2021 (ఆడిట్‌చేయనివి) |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం | 24617 | 69960 | 25043 | 24617 | 69960 | 25043 |
| 2. | కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు) | (7526) | (35293) | (7707) | (7627) | (35553) | (7810) |
| 3. | పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత) | (7526) | (35293) | (7707) | (7627) | (35553) | (7810) |
| 4. | పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత) | (5821) | (26764) | (5867) | (5922) | (27025) | (5970) |
| 5. | కాలవ్యవధిలో (పన్ను తరువాత) కాలవ్యవధి (సమీకృత లాభం/(నష్టం) లో పూర్తి సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత) | (5829) | (26803) | (6224) | (5930) | (27064) | (6327) |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం (పూర్తిగా చెల్లించిన, రూ.10/-చొ॥న ముఖ విలువ) | 7216 | 7216 | 7216 | 7216 | 7216 | 7216 |
| 7. | వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/-చొ॥న) | | | | | | |
| | 1. బేసిక్: రూ. | (8.07) | (37.09) | (8.13) | (8.16) | (37.34) | (8.23) |
| | 2. డైల్యూటెడ్: రూ. | (8.07) | (37.09) | (8.13) | (8.16) | (37.34) | (8.23) |

**గమనిక:**
1. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినది మరియు 13 ఫిబ్రవరి, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక వివరాల నివేదిక పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మెట్ స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్స్ **www.nseindia.com** మరియు **www.bseindia.com** మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై **www.bgrcorp.com** పై అందుబాటులో ఉంటాయి.

బిజిఆర్ ఎనర్జీ సిస్టమ్స్ లిమిటెడ్ తరపున

ప్రదేశం: చెన్నై
తేది: 13 ఫిబ్రవరి, 2023.

అరుణ్ గోవింద్ రఘుపతి
మేనేజింగ్ డైరెక్టర్